సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,13 డిశంబర్ 2023




## సిఎం పర్యటన ఏర్పాట్లు వేగవంతం చెయ్యాలి

**జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్‌సుందర్ రెడ్డి**



**భీమవరం,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం పర్యటన నేపథ్యంలో మంగళవారం స్థానిక బైపాస్ రోడ్‌లోని గ్రంధి వెంకటేశ్వర రావు ప్రభుత్వ జూనియర్ కాలేజీ వెనుక లేఔట్‌లో స్థభా వేదిక, పురపాలక సంఘం ప్రక్కన లూథరన్ హైస్కూలు గ్రౌండులో హెలిప్యాడ్‌ను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంభందిత అధికారులతో కలసి పరిశీలించారు.సభాస్థలి,హెలిప్యాడ్ సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జిల్లా జాయింటు కలెక్టరు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సభావేదిక, హెలిప్యాడ్ స్థలాల్లో ఇంకా మిగిలి ఉన్న వర్షపు నీటిని తొడించి, నేల చదును చేయాలన్నారు. హెలిప్యాడ్ గ్రౌండింగ్,సభాస్థలి ఏర్పాట్లు,వాహనాలు పార్కింగు, బారికేట్లు, తదితర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చెయ్యాన్నారు. శాఖలు వారీగా కేటాయించిన పనులు అంత్యంత బాధ్యతతో సమన్వయంతో పనిచేసి సకాలంలో పూర్తి చెయ్యాలన్నారు ఏ రోజు చేసిన పనులను ఆ రోజు సాయంత్రానికి జిల్లా కలెక్టరు కార్యాలయానికి పూర్తి స్థాయి నివేదికలు ఇవ్వాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికార్లకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, జిల్లా ఆర్అండ్‌బి శాఖ అధికారి బి.లోకేశ్వర రావు, పురపాలక సంఘం కమీషనరు యం శ్యామల, మున్సిపల్ ఇంజనీరు పి.త్రినాధరావు, ఏసిపి పి.గౌరు, మండల సర్వేయరు జి.నాగబాబు, టౌన్ సర్వేయరు రామా భాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు పోలీస్ స్టేషన్లలో డీఐజీ తనిఖీలు





**పాలకొల్లు, మేజం న్యూస్:** స్థానిక పట్టణ , రూరల్, పోలీస్ స్టేషన్ సాధారణ తనిఖీల్లో భాగంగా ఏలూరు రేంజ్ డి.ఐ.జి జివిజి అశోక్ కుమార్‌విచ్చేశారు.ఆయనకు సాదరం గా స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ పట్టణ, రూరల,సీఐలు, ఎస్సైలు డిఐజి మీడియాతో మాట్లాడుతూ సాధారణ తనిఖీ లో భాగంగా పాలకొల్లు పరిధిలోని టౌన్, రూరల్‌స్టేషన్ తనిఖీ చేయడం జరిగిందని 2023 సంవత్సరం పూర్తి అవుతున్న సందర్భంలో పెండింగ్ ఉన్న పాత కేసులు లా అండ్ ఆర్డర్స్ సంఘటనలు, ఏవిధంగా ఉన్నాయి తనిఖీ చేయడం జరిగిందని జిల్లా లో శాంతిభద్రతలు గంజాయి వంటి కేసులు అదుపులో ఉన్నాయని,గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరంగంజాయిఅక్రమ రవాణా తగ్గిందని పోలీస్‌శాఖ సక్రమంగా పనిచేస్తుం దని ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ చేస్తూ శాంతిభద్రతల విషయంలో నేరస్తుల విషయంలో నిఘ నిర్వహిస్తున్నామని తెలియ జేశారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూసిబ్బంది కొరకు ఉండడం మాట వాస్తవమేననిఇటీవలఎస్సైల రిక్రూ ట్మెంట్‌లోజరిగినసమస్యపైహైకోర్టు క్లియరెన్స్ వచ్చిందని, వచ్చే సంవత్సరంలో కానిస్టేబుల్ నియామకాలు జరుగుతాయని ఆయన తెలిపారు,మీపరిధిలోఎటువంటి సమాచారం ఇవ్వాలన్న 15400 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. సమాచారంఇచ్చినవ్యక్తి సమాచారం గోప్యంగా ఉంచుతామని డిఐజి తెలియ జేశారు. అనంతరం క్షీర రామలింగేశ్వర స్వామిని దర్శించుకొనిపూజలు నిర్వహించా రు. ఆలయఈవో,చైర్మన్ వైసీపీ నియోజవర్గ ఇంచార్జ్ గుడాల గోపి వేద పండితుల ద్వారా ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటం అందించారు.

# అర్హులందరికీ కేంద్ర సంక్షేమ పధకాలు

### అందించాలన్నదే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యం

### -గాలాయిగూడెంలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో రాష్ట్ర గవర్నరు ఎస్.అబ్దుల్ నజీర్







**దెందులూరు,మేజర్‌న్యూస్** : భారత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాలప్రయోజనాలనుఅర్హులందరికి అందజే యడంతోపాటు ఆయా పథకాల అమల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని గౌ.రాష్ట్ర గవర్నరు జస్టీస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు.వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం మంగళవారం ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయిగూడెంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో ఘనంగా నిర్వహించింది.ఈకార్యక్రమంలో రాష్ట్ర గవర్నరు ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత కేంద్ర సంక్షేమ పధకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర డిజిటల్ ప్రచార వాహనానికి రాష్ట్ర గవర్నరు పచ్చజెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు శాసన సభ్యులు కొఠారు అబ్బయ్యచౌదరి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ మహ్మద్ దివాన్ మైదీన్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వ పధకాలు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం అవాస్ యోజన, ఆయుష్మాన్ బారత్, సామాజికి భద్రత పధకం, హర్ ఘర్‌జల్-జలజీవన్‌మిషన్‌ప్రధానమంత్రి జనఆరోగ్య యోజన, ప్రధాన మంత్రి మాతృత్వ వందనయోజన, పిఎం గరీభ్ కల్యాణ్ అన్నయోజన, కిసాన్ డ్రోన్, పిఎం భారతీయ జనఔషద కేంద్రం, సర్వే అండ్ ల్యాండ్ సెటిల్ మెంట్ స్టాల్, వ్యవసాయశాఖ, మహిళా శిశు సంక్షేమ అభివృద్ధిశాఖ, పోషణ్ అభియాన్, తదితర స్టాల్స్‌ను రాష్ట్ర గవర్నరు అబ్దుల్ నజీర్ జిల్లాకలెక్టర్,ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో డ్రోన్‌స్ప్రై ద్వారానానో ఎరువులు, పురుగుమందులు, పంటలపై పిచికారిచేసే విధానాన్ని రాష్ట్ర గవర్నర్కు వివరించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోది రికార్డెడ్ వీడియో సందేశాన్ని ఎల్ ఇడి స్క్రీన్ ద్వారా ప్రదర్శించగా అందరూవీక్షించారు.అనంతరం జరిగిన సభలో రాష్ట్ర గవర్నరు అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మన ప్రధాన మంత్రి నరేంద్రమోది ఒకసారి చెప్పినట్లుగా నేను ఉదహరిస్తున్నాననిప్రభుత్వంపౌరులఅవసరాలను గుర్తించాలి. వారికి వారి హక్కులను ఇవ్వాలి... ఇది సహజన్యాయం.. సామాజిక న్యాయం అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సంతృప్త ప్రాతిపధికన భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ఔట్ రిచ్ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఆయుష్మాన్ భారత్ యోజన - ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.5.లక్షల ఉచితఆరోగ్య సంరక్షణను అందించడం.పీఎం ఆవాస్ యోజన - పేదలకు గృహనిర్మాణ పథకంబీ జల్ జీవన్ మిషన్-ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడంబీ పీఎం కిసాన్ సమ్మాన్ - రైతులకు స్వల్పకాలిక రుణ సదుపాయం కల్పించడం. పీఎం పోషణ్ అభియాన్-పాఠశాలవిద్యార్థులకు పౌష్టికాహారం అందించడం. దీన్ దయాళ్ అంత్యోదయ యోజన- జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద పేదరిక నిర్మూలనకార్యక్రమం.పీఎంఉజ్వలయోజన-పేద కుటుంబాల కు చెందిన మహిళలకు ఉచిత ఎల్పీజీ కనెక్షన్లు ఇవ్వడంబీ పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన - లబ్ధిదారులకు నెలకు 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలను అందించడంబీ పీఎం భారతీయ జన ఔషధి పరియోజన - జనరిక్ మందులను చాలా తక్కువ ధరకు అందించడం.పీఎం స్వామిత్వ - గ్రామాల సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్.

**ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సత్కారం...**

రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా కేవలం సాంప్రదాయ జీవన ఎరువులు వినియోగించి మంచి దిగుబడులు సాధిస్తున్న ఆదర్శ రైతు చల్లా సత్యనారాయణ గౌడ్(రాయన్నపాలెం) పొదుపు సంఘాల్లో విజయవంతమైన సభ్యురాలిగా ఉన్నత ప్రగతి సాధించిన కొవ్వలికి చెందిన శీలం నాగదుర్గను, స్వచ్ఛ సంకల్పం అమల్లో అవరాళ కృషిచేస్తున్న గోపన్నపాలెం సర్పంచ్ కోటి నాగమల్లేశ్వరమ్మకు రాష్ట్ర గవర్నరు చేతులమీదుగా సత్కరించి మెమోంటోలు అందించారు. అనంతరం వివిధ పథకాల్లో లబ్దిపొందుతున్న లబ్దిదారుల మనోబావాలువెల్లడించారు.

**ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్ధినీ విద్యార్థులు, వీరమళ్ల సత్యనారాయణ బుర్రకథ బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.గోపన్నపాలెం వ్యాయామ పాఠశాలకు చెందిన విద్యార్థులుప్రదర్శించిన స్కిట్ ప్రకృతిని పరిరక్షించుకోవడంపై అందరిని ఆలోచింప చేసింది.జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి వందన సమర్పణ గావించారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, ఏలూరు ఆర్డీఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డ్వామా పిడి ఎ.రాము, డిఆర్డిఏపిడి డా.ఆర్.విజయరాజు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై.రామకృష్ణ, హౌసింగ్ పిడి కె.రవికుమార్, ఉధ్యానశాఖ డిడి రామ్మోహన్‌రావు, డిఇఓ శ్యామ్ సుందర్, డిఎంహెచ్ఓ డా.శర్మిష్ట, ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి, వివిధ శాఖలజిల్లా అధాకారులుకార్యక్రమఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఓటు హక్కు పొందడమే కాదు వినియోగించు కోవాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:**పటిష్ఠమైన ప్రజా స్వామ్యానికి ఓటరుగా నమోదు కావడంతో పాటు ఓటు హక్కు తప్పనిసరిగా వినియో గించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కోటదిబ్బలోవున్నప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలోఓటు ఎంతో విలువైనదని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగిం చుకుని దేశఅభివృద్ధిలోభాగస్వామ్యంకావాల న్నారు.18 ఏళ్ళు నిడిన వారితో పాటు 17 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా ప్రోగ్రెసివ్ ఓటరుల్లుగా నమోదు కావచ్చునన్నారు. జనవరి,ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటవ తేదీ ప్రాతిపదికగా 18 ఏళ్ళు నిండగానే ఓటరుగా నమోదు కాబడత రాన్నరు.ఓటు హక్కు పొందడం,వినియోగించు కోవడంపై అవగ హన పెంచుకోవడంతో పాటు మిగిలిన వారిలో కూడా అవగహన, చైతన్యం కల్పించాల న్నారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటుహక్కువినియోగించు కోవడంపై కోటదిబ్బ జూనియర్ కాలేజి అవరణలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రప్రదర్శనుప్రారంభించారు. ఈసందర్భ ంగా ఆయన పోలింగ్ కేంద్రంలో ఓటువేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా విద్యార్థుల కు వివరించారు..ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటువేసేవిధానం తెలుసు కుని నమ్మకాన్ని పెంపొందించుకో వాలన్నారు .తొలుతఓటరుప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.మానవహారం చేపట్టారు.అనంతరం కోటదిబ్బ నుంచి పేరయ్య కోనేరు వరకు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో సుబ్బారావు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ,తహశీల్దార్ బిసోమశేఖర్, కళాశాల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు మందలింపుతో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి భారతీయ విద్యా భవన్స్ పాఠశాలలో ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన ఘటన చోటుచేసుకుంది. ఒక విద్యార్థిని హోమ్ వర్క్ చేసిన స్కూల్ పుస్తకం అదృశ్యం కావడంతో మందలించిన ఉపాధ్యాయుడు. పాఠశాల భవనం రెండవ అంతస్తు పైనుంచి కిందకు దూకిన నాగపూర్ కు చెందిన గరీమా అనే13 సంవత్సరాల బాలిక 8వ తరగతి చదువుతూ హాస్టల్లో ఉంటోంది. సంస్కృతం చెప్పే ఉపాధ్యాయుడు పి.శ్రీనివాస్ విద్యార్థులకు పాఠం చెబుతుండగా మందలించడంతో ఒక్కసారిగా పరుగున బయటకు వచ్చి భవనం పైనుంచి కిందకు దూకడంతో కాళ్లకు బలమైన గాయాలైనట్లు సమాచారం. విద్యార్థిని రెండు అరికాళ్లు మడమలు విరుగగా, మోకాళ్ళు, నడుం వద్ద ఎముకలకు దెబ్బ తగిలినట్లు సమాచారం. హుటాహుటిన తాడేపల్లిగూడెం ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్ల గా అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం రాజమండ్రి ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. దీనిపై స్పందించడానికి పాఠశాలకు సంబంధించిన ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడం, వ్యాయామ ఉపాధ్యాయుడు పూర్తి సమాచారం అందించలేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ప్రమాదం జరిగినప్పటి నుంచి విషయం బయటకు పొక్కకుండా గోప్యంగా ఉంచిన పాఠశాల యాజమాన్యం మీడియా ప్రతినిధులను సైతం పాఠశాలలోకి అనుమతించలేదు. భవన్స్ యాజమన్యం, సిబ్బందిని వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెప్పిన వైనం. ఈ ఘటనకు బాధ్యుడైన క్లాస్ టీచర్ శ్రీనివాస్ పై భవన్స్ యాజమాన్యం కేవలం ఒక్కరోజు సస్పెండ్ విధించామని చెప్పడం విడ్డూరం. ఈ ఘటన జరిగి గంటలు గడిచిన అటు విద్యా శాఖ అధికారులు గానీ సంబంధిత అధికారులు గానీ ఘటనా స్థలానికి చేరుకోకపైవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనకు కారణమైన స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, స్కూల్ యాజమాన్యం పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## 14న పంట నష్టపోయిన రైతులు, కౌలు రైతుల సమావేశం

**పెనుగొండ, మేజర్‌న్యూస్:** మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులు,కౌలు రైతులకు సమావేశం ఈ నెల 14న ఉదయం 10 గంటలకు ఆచంట శాసనసభ్యులు, మాజీ మంత్రి చెరుకువాడశ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలోసమావేశం జరుగుతుంది. ఆచంటనియోజకవర్గ పరిధిలో ఆచంట,పెనుగొండ,పెనుమంట్ర, పోడూరు, నాలుగు మండలాల వ్యవసాయ రైతులు, కౌలు రైతు సోదరులందరికి ఆచంట అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ సముదా యమునందు సమావేశము ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. కనుక రైతు, కౌలు రైతులు ఈ సమావేశమునకు హాజరు కావలసిందిగా కోరారు.

## ఆరోగ్యశ్రీలో రూ.25 లక్షలు వరకు ఉచిత వైద్యం

**మంత్రి చెల్లుబోయిన**



**నర్సాపురం, మేజర్ న్యూస్** :రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం విషయంలో ఎటువంటి ఇబ్బందులు పడకూడదని రూ 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందేలా చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభినందనీయుడని మన రాష్ట్ర ప్రజలు అదృష్ట వంతులని రాష్ట్ర బీసీ సంక్షేమం,సమాచార పౌర సంబంధాలు, సినిమా ఆటోగ్రాఫీ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు.మంగళ వారం పట్టణంలో 22,వ వార్డు పిల్ల కాలువ గట్టు మామిడి తోటలో మున్సిపాలిటీకి చెందినఉద్యోగస్తులుసచివాలయాల సిబ్బంది వాలంటీర్లు కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం పిక్నిక్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చెల్లు బోయిన శ్రీనివాస్ వేణు గోపాలకృష్ణ, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు అందరూ కలిసికట్టుగా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరుపుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. ప్రకృతి అంటే ప్రాణం పకృతి ప్రాధాన్యతను తెలుసుకుని చెట్టు కింద భోజనం చేసి తరువాత పొందే అనుభూతి ఆరోగ్యం ఇవి అన్ని గొప్ప సంస్కరణకు సంబంధించిన అంశాలని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో ఉద్యోగస్తుల్లో ఉన్న టాలెంటు ప్రదర్శించటం పదిమంది కలిసి న చోట ఆ మనుషుల ఉత్సాహంబయటకువస్తుందని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రభువులు పాలించేటువంటి ప్రజలకు జవాబుదారీగా ఉద్యోగస్తులు పని చేసే వారిని అన్నారు. గడచిన ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రజలకు చేరువుగా వారి యొక్క అవసరాలు తీర్చే విధంగా పాలన జరగాలని 73, 74 సంవత్సరంలో రాజ్యాంగ సవరణ జరిగిందని అప్పటికి ఇప్పటికీ వ్యత్యాసం ఉందని ఆయన అన్నారు.మొదటిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకి పాలను చేరువయ్యేలా సచివాలయ వ్యవస్థను వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి వినూత్నమైన మార్పును తెచ్చారు అని ఆయన అన్నారు. సమాజంలో మహిళలు ఈ రోజుని అన్ని రంగాల్లోనూ ముందు ఉంటున్నారంటే మహాత్మా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి ను మహిళ విద్యావంతు రాలుగా చేయడమే కారణం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశంలో ఉన్న అసమానతలను తొలగించడానికి రాజ్యాంగ ను తీసుకు వచ్చి సంఘసంస్కర్త అయ్యారని అన్నారు. అలాంటి సంస్కరణలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ఒక సంఘసంస్కర్తల నాకు కనిపిస్తున్నారని ఆయన అన్నారు. పేదవారు బిడ్డలను చదివించుకొనుట కు ఇబ్బందులు పడకూడదని అమ్మ ఒడి పథకమును అమలుచేస్తున్న కారణంగా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జరిగిందని ఆయన అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకమును ప్రవేశపెట్టి కోట్లాదిమంది ప్రాణాలను కాపాడారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఆరోగ్య శ్రీ పథకమును రూ 25 లక్షల పెంచి ఉచిత వైద్యం పెంచడం మన రాష్ట్ర ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ కార్తీక మాసం చివరి రోజు ఆత్మీయ సమ్మేళన పిక్నిక్ కార్యక్రమంను మున్సిపల్ సిబ్బంది,సచివాలయం సిబ్బంది, వాలంటరీలు, కౌన్సిలర్లు, సచివాలయం కన్వీనర్లు, ఒక కుటుంబంల కలిసి ఆనందంగా జరుపు కోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. గతంలోఎంతో మందిముఖ్యమంత్రులు పరిపాలిం చారని కానిగతానికి ఇప్పటికీ పరిపాలనలో వినూత్నమైన మార్పును జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు . నరసాపురం మున్సిపాలిటీల్లోగతంలో150 మంది సిబ్బంది పని చేసే వారని ఇప్పుడు సుమారు 650 మంది పనిచేస్తున్నారని ఆయన అన్నారు. దేశం మొత్తం జగన్మోహన్ రెడ్డి పాలన విధానమును ఆదర్శం గా తీసుకుని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు. ఆయన పాలనలో మనందరం కుటుంబ సభ్యులుగా కలిసి భాగస్వాములు అవుదామని అన్నారు.అనంతరం వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రెశ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, భూసారపు జయప్రకాష్, షేక్ బుల్ మస్తాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయం కన్వీనర్లు, ఉద్యోగస్తులు, సచివాలయంల సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్.పార్టీకి పెమ్మాడి రాజీనామా



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్** :మండలం వై.ఎస్.ఆర్. పార్టీ అధికార ప్రతినిధి పెమ్మాడి సుధాకర్ పార్టీలో తన పదవికి,పార్టీ సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేసారు.ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని పార్టీ కార్యాలయానికి పంపించినట్లు సుధాకర్ తెలిపారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో సభ్యునిగా కొనసాగిన సుధాకర్, 2019ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే ప్రసాదరాజు గెలుపుకు కృషి చేసారు. అధికారంలోకి వచ్చాక సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా నియమితులైయ్యి పార్టీకి సేవలు అందించారు. ప్రస్తుతం నర్సాపురం మండలం అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న సుధాకర్ వ్యక్తిగత కారణాలతో పార్టీకి,పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## అంగన్‌వాడిల ఆందోళనకు టిడిపి,జనసేన అండ

### - ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** సేవా భావంతో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు కనీస వేతన చట్టం ప్రకారం ప్రభుత్వం జీతాలు పెంచాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం తమ న్యాయమైన కోర్కెల సాధనకై అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్ష శిబిరం ఆయన సందర్శించి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ న్యాయమైన కోరికల సాధనకై తలపెట్టిన పోరాటానికి టిడిపి, జనసేన కూటమి అండగా ఉంటుందని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ 4500 ఉన్న జీతం రూ 10,500 కు పెరిగిందని, ఈ ప్రభుత్వంలో పెరగకపోగా ప్రతి నెల జీతాలు అందని పరిస్థితితుల్లో ఆర్థిక ఇబ్బందులు అనుభవిస్తున్నారు అన్నారు. చిన్నపిల్లలతోపాటు గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీతో పాటు తల్లిగా పిల్లల ఆలనా, పాలనా చూస్తుంటారన్నారు.

ఇటువంటి సేవలు అందిస్తున్న టీచర్లు,ఆయాలకు జీతాలుపెంపుతో పాటు పిఎఫ్ గ్రాడ్యుటీవంటివిప్రభుత్వం అందిం చాలన్నారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్లుకు లేని యాప్‌లు ప్రభుత్వం వీరిపై రుద్దడంతోతీవ్ర ఒత్తిడితో ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. వీర్ని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడంతో అమ్మ ఒడి, చేయూత వంటి కనీస సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. మీన్యాయమైన కోరికలు తీరేవరకు జరిపే పోరాటానికి అండగా ఉంటామని, అప్పటికి అమలు చేయకపోతే రాబోయేది ప్రజా ప్రభుత్వమేనన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ల దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే రామానాయుడు హామీ ఇచ్చారు. ఆందోళన కార్యక్రమ నిర్వహణకు సంబంధించి రూ పదివేలును అందజేశారు. యలమంచిలి, పోడూరులలో జరుగుతున్న కార్యక్రమాల నిర్వహణకు రూ.10వేలు చొప్పున అందిస్తానని తెలిపారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న ముప్పిడి



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: వెంకన్న ఆలయానికి మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు విచ్చేశారు. ముందుగా స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. అనంతరం హర్ష వనంలో ఆర్యవైశ్యులు ఏర్పాటుచేసిన కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు. ఆర్యవైశ్యులు ఆయనను దృశ్యాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ కూరాకుల వీర వెంకట సత్యనారాయణ (బుజ్జి) నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజీ, రాజమహేంద్రవరం పార్లమెంట్ ఐటీడీపి జనరల్ సెక్రటరీ ఆలపాటి నాని, దుద్దుకూరు ఉప సర్పంచ్ కోలుకులూరి రవికుమార్,వీరిశెట్టి రామారావు, ఆయనతో ఉన్నారు.

## అగిరిపల్లిలో అంగన్వాడి కార్యకర్తలు ధర్నా



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి బస్టాండ్ ఆవరణలో మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వంతో చర్చలు విఫలం అవ్వటంతో మంగళవారం నుంచి సమ్మె సైరన్ మోగించినట్లు,అన్ని అంగన్వాడి కేంద్రాల మూసివేసి, ప్రాజెక్ట్ ఆఫీసర్ల ఎదుట నిరసన వ్యక్తం చేపట్టనున్న అంగన్వాడీలు కార్యకర్తలు తెలిపారు. అంగన్వాడీలు కార్యకర్తలకు సంఘీభావంగా పాల్గొన్న మండల సిపిఎం నాయకుడు సత్తు కోటేశ్వరావు మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ డిమాండ్ల పై ఆందోళన వ్యక్తం చేస్తున్న అంగన్వాడిల సమస్యలు పరిష్కరించి,వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పథకాల రద్దులో ఉన్న శ్రద్ధ సంక్షేమంపై లేదు

### టిడిపి ఇన్చార్జి 'ముద్దరబోయిన'




**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ పథకాల రద్దులో ఉన్న శ్రద్ధ, సంక్షేమంపై చూపడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా వైఫల్యం చెందారని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధి వట్టిగుడిపాడు గ్రామంలో మంగళవారం ఎస్సీ కాలనీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో విదేశీ విద్యను ప్రోత్సహించి, బడుగు, బలహీన వర్గాలకు విదేశీ విద్యను చేరువ చేయగా,జగన్ రెడ్డి మాత్రం నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూ వారిని మాత్రం విద్యకు దూరం చేశాడన్నారు. చివరికి పీజీ విద్యను కూడా వారికి దూరం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందిస్తే,మరింత మెరుగ్గా స్కాలర్షిప్ లు ఇస్తానని, ఇంటిలో పిల్లల చదువుకు మాత్రం ప్రశ్నార్థకం చేశాడన్నారు. అమ్మ ఒడి పేరుతో ఒక్కరికి మాత్రమే నిధులు ఇచ్చి, పేదల ఇళ్లల్లో ఒక్కరిని చదువుకు దగ్గర చేసి, మరొకరిని దూరం చేశాడని,ఒక్కటే అర్థం కాలేదని, రెండు కళ్ళల్లో ఆ అమ్మ ఏ కంటిని పోడుచుకోవాలో చెప్పాలన్నారు. దీనిలో లోపాన్ని ఎత్తిచూపితే రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రం కళ్ళున్న కబోదిలా వ్యవహరించాడని,అందుకే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక,ఎంతమంది చదువుకుంటే అంతమందికి ఒక్కొక్కరికి 15వేల రూపాయలు అందిస్తామన్నారు. అదేవిధంగా ఎస్సీలకు ఉచిత విద్యుత్అని,గుడ్డిదారిన విద్యుత్ ఛార్జీలు పెంచి,ముక్కు పిండి విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్న ఘనత జగన్ రెడ్డిదన్నారు. గత ప్రభుత్వాలు కార్పొరేషన్ల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిస్తే, జగన్ రెడ్డి ప్రభుత్వం ఆ కార్పొరేషన్లనీ ప్రశ్నార్థకం చేసాడన్నారు. కార్పొరేషన్ల ద్వారా రాష్ట్రంలో కానీ, నియోజకవర్గంలో గాని ఎంతమందికి ఉపాధి కల్పించారో స్థానిక శాసనసభ్యులు చెప్పగలరా అంటూ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు చింతపట్ల చక్రధర్ రావు , సత్యం బాబు , గ్రామ పార్టీ అధ్యక్షులు చింతారావు, ఎలికే గంగరాజు,ఎలమర్తి ఉషారాణి ఎలమంచి వసంత బాబు, నాగ కాటంరాజు ,ఎలమర్తి ఏసుబాబు, పరిమి కోరిమేలు, హొటల్ మన గ్రామ సర్పంచ్ జలసత్రం వంశీకృష్ణ, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కైకలూరులో అంగన్‌వాడీల నిరవధిక సమ్మె



**కైకలూరు,మేజర్‌న్యూస్:** అంగనవాడిస్కూల్స్ బందు చేసి కైకలూరు ప్రధాన సెంటర్లో మండల ఆఫీస్ ప్రాంగణంలో నిరవధిక సమ్మె చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి అంటూ నినాదాలు చేశారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి, రిటైర్మెంట్ బెన్ఫిట్ 5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి. 8. మినీ సెంటర్లును మెయిన్ సెంటర్‌గా మార్చాలి. ఐ. సి. డి. ఎస్. కు బడ్జెట్‌పెంచాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలి. ఎఫ్ ఆర్‌యస్ యాప్ రద్దుచేయాలి, అంగన్వాడీ సెంటర్ అద్దెలు, బిల్లుల బకాయిలు చెల్లించాలి. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డిఎన్విడి ప్రసాద్, సిఐటి మండల కార్యదర్శి లాజర్ కే, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు కే సుజాత డిమాండ్ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మీనా కుమారి,విజిత, ఝాన్సీ, మండలంలోని మూడు సెక్టార్ లోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** శ్రీ ఓకుళ మాత నిత్యాన్నదాన పథకానికి భీమడోలు గ్రామానికి చెందిన ఉనికిల రాఘవమ్మ పేరున 1లక్ష116రూపాయలు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందజేశారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన వారికి ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామి వారి ప్రసాదాలను బాండ్ పత్రాలను అందజేసి స్వామివారి ప్రత్యేక దర్శన భాగ్యాన్ని ఏర్పాటు చేసి వారికి అభినందనలు తెలిపారు.

## భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలి

**బిజెపి కన్వీనర్ పివిఆర్**



**మొగల్తూరు, మేజర్ న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు జరుపుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి కావాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం వికసిత భారత్ సంకల్పయాత్ర లో భాగముగాజగన్నాథపురం, కాళీపట్నం గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలనేది ప్రధానమంత్రి ఆకాంక్షాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అంతా పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉన్నమట్ల కబర్ది మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారంపూడి రాము, బాబి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగాసనా ఛాంపియన్ షిప్ పోటీలకు హీల్ బాలికలు



**ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్:** డిసెంబర్ నెలాఖరులో నిర్వహించబోయే జాతీయస్థాయి యోగాసనా పోటీలకు మండల పరిధి తోటపల్లి గ్రామ శివారులోగల హీల్ పారడైజ్ స్కూలుకు చెందిన ఆర్.కవిత(6వ తరగతి), వి.కాక్షాయని(4వ తరగతి)లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బి.సాయిబాబు తెలిపారు. మంగళవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 9నుండి 11 వరకు నాగార్జున విశ్వ విద్యాలయంలో నిర్వహించబడిన 4వ రాష్ట్ర స్థాయి యోగాసనా అర్హత పోటీలలో ఇరువురు హీల్ బాలికలు సుబ్బుస్ రిథమిక్ పెయిర్ సిల్వర్ మెడల్స్ సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు. సత్యప్రసాద్, క్యాంపస్ చైర్మన్ పిన్నమనేని ధన ప్రకాష్, సి.ఈ. ఓ. కూరపాటి అజయ్ కుమార్, పి.ఇ.టిలు నాగరాజు, ప్రభుదాసు, పలువురు ఉపాధ్యాయులు, జాతీయ పోటీలకు అర్హత సాధించిన బాలికల ను అభినందించారు.


## కేంద్ర సహకార బ్యాంకు సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** కేంద్ర సహకార బ్యాంక్ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. జిల్లా కో-ఆపరేటివ్ సహకార కేంద్ర బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలు , సౌకర్యాలపై కేంద్ర బ్యాంకు చైర్మన్ , సీఈఓ ఆదేశానుసారంగా నాబార్డు వారి సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కళాజాత కోడూరు , చినపాలపర్రు గ్రామాల్లో రవితేజ కళాజాత సభ్యులు వీరయ్య బృందం ప్రజలను ఆకట్టుకునే విధంగా పాటలు , నాటికల రూపంలో ప్రదర్శించారు. మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రుణ సౌకర్యాల కోసం పొదుపు ఖాతా తెలిస్తే బహుళ ప్రయోజనాలు ఉంటాయన్నారు. పీఎం జీవన్ జ్యోతి , పిఎం సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన , కిసాన్ క్రెడిట్ కార్డు , నగదు రహిత లావాదేవీలు ,ఏటీఎం,రూపే,డెబిట్ కార్డు వాడకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సత్య శ్రీనివాసరావు,కళాజాత సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కౌలు రైతు అంత్యక్రియల్లో ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

**మట్టి ఖర్చులకు రూ.30 వేల సాయం**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో వడ్లవాని పాలెం దళిత సామాజిక వర్గానికి చెందిన కౌలు రైతు గెడ్డం ప్రభాకర్ రావు (పెద్దిరాజు) చేతికి అందాల్సిన వరి పంట తుఫాను ముంపుతో పూర్తిగా ధ్వంసం కావడంతో కోలుకోలేని నష్టం వాటిల్లింది. ఆ పంట చేను చూసి ఆందోళనతో ఆ పొలం వద్ద గుండె పగిలి మృతి చెందాడు. ఆ పొలమును పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చూసి మృతుడు ప్రభాకర్ రావు మృతదేహాన్ని సందర్శించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడు ప్రభాకర్ రావు మట్టి ఖర్చు నిమిత్తం రూ.30వేలు తక్షణసాయంగా అందించారు. మృతుడు శవ పేటికను ఎమ్మెల్యే మోశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో చేతికి అందాల్సిన వరి పంట పూర్తిగా ముంపు పాలైన పరిస్థితిని చూసి ఆందోళనతో పొలం వద్దే గుండె పోటుతో మృతి చెందిన దళిత కౌలు రైతు గెడ్డం ప్రభాకర్ రావు (పెద్దిరాజు) మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. మృతుడు కుటుంబానికి 5 లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలనిఎమ్మెల్యే డిమాండ్ చేశారు,మృతుడు ప్రభాకర్ రావు మృతదేహాన్ని సందర్శించి చలించిన ఎమ్మెల్యే రామానాయుడు తక్షణసాయంగా మట్టి ఖర్చులు నిమిత్తం రూ. 30వేలు అందించారు. మృతుడు ప్రభాకర్ రావు అంత్యక్రియల్లో శవ పెటికను ఎమ్మెల్యే రామానాయుడు మోసారు,

# అంగన్వాడి సెంటర్లకు తాళాలు

**సమ్మెలో పాల్గొన్న సిబ్బంది**



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** అంగన్ వాడీ ఉద్యోగుల కోర్కెలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టారు. దీనిలో భాగంగా మంగళవారంనరసాపురం పట్టణం మండలంలో అంగన్ వాడీ సెంటర్స్ అన్ని తాళాలు వేసి సమ్మెలో పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో సమ్మెకు సూచనగా టెంట్ ఏసి నిరసన చేపట్టారు. మా న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆమీను అమలు చేయాలని కనీస వేతనం గ్రాడ్యుటి అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఈ శిబిరాన్ని ఉద్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించకుండా సమ్మె బాట పట్టే విధంగా వ్యవహరించటం సరైంది కాదన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలగ వారి యొక్క న్యాయమైన కోర్కెలు కోసం అనేక ఆందోళన పోరాటాలు నిరసన కార్యక్రమాలు అర్జీలు వినతి పత్రాలు అందజేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం వారి కోర్కెలు పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరికి నిదర్శమే అంగన్ వాడీలు సమ్మె బాట పటరన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా వేతనం పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని మినీ సెంటర్స్ ను మెయిన్ సెంటర్ గా మార్చాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు పెంచాలని, 50% పెన్షన్ సదుపాయం కల్పించాలని హెల్పర్ ప్రమోషన్ నిబంధన రూపొందించి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్క్స్ అండ్ హెల్పర్స్ సంఘల నాయకులు జె శ్రీ లక్ష్మీ రజినీ నిర్మాలకుమరి,జి రాజేశ్వరి, జి వెంకటలక్ష్మి, బి నాగలక్ష్మి, ప్రేమకుమరి,రాజేశ్వరి, రత్నకుమారి,ఎ నీలిమ, వి కృష్ణవేణి,యస్ ఉమా సిఐటియు నాయకులు పొన్నాడ రాము, తెలగం శెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు గోపాలన్**



**పాలకోడెరు,మేజర్‌న్యూస్:** అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ప్రభుత్వం తీరు మార్చుకోకపోతేరాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని సిఐటియు జిల్లాఅధ్యక్షులు జేఎన్వి గోపాలన్ హెచ్చరించారు. మంగళవారం నాడు అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా పాలకోడేరు తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీలు నేలపై బైఠాయించి నిరసన తెలియజేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించాలని ఎన్నో ఏళ్ల నుంచి వివిధ దశల్లో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు చెల్లిస్తామని చెప్పిన జగన్ హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ కింద ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్పర్లకు ప్రమోషన్లకు వయోపరిమితి 50 ఏళ్లకు పెంచాలన్నారు. సమస్యలు పరిష్కరిం చకపోతే ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శేషపు ఆశ్రయ, పంచాయతీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కృష్ణంరాజు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు లారెన్స్ కుమారి, విజయలక్ష్మి, విమల, తులసి, ఎం.విమల,హేమ కుమారి మరియమ్మ పాల్గొన్నారు.

# అంగన్వాడీల కనీస వేతనం 26 వేలు చెల్లించాలి



**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం రూ 26వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్ డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోరుతూ ఈనెల 12 నుండి సిఐటియు , ఏఐటియుసి , ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ముదినేపల్లి రెవెన్యూ కార్యాలయం సమీపంలో నిరవధిక సమ్మె నిర్వహించారు. సమ్మె శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడిల న్యాయమైన కోర్కెలను అమలు చేయకుండా ఆర్థికంగా అణిసివేస్తుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని , రిటైర్మెంట్ బెనిఫిట్‌ను 5 లక్షలకు పెంచి వేతనంలో సగం పింఛనుగా ఇవ్వాలన్నారు. సర్వీసులో ఉండి మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఏ , ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని , లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని , ఫ్రీ స్కూలును బలోపేతం చేయాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని , సర్వీసును 62 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈ సమ్మెకు మద్దతుగా తెలుగుదేశం నాయకులు కొడాలి వినోద్,వీరమల్లు నరసింహారావు, యూటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి జే గోపి , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిన్నం మాధవ , ముఖ్య ప్రతినిధులు పి మణి , ఎస్ అరుణ ,బి పద్మ,జి రిబ్కా తోపాటు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు , సహాయకులు పాల్గొన్నారు.

## 19న భీమవరంకు సీఎం జగన్

**ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్**



**భీమవరం,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన ఈనెల 19వ తేదీన భీమవరం ఉండే అవకాశం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మంగళవారం ఏర్పాట్లు పరిశీలించారు. వాస్తవానికి ఈ నెల 12వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన ముందు ఖరారైంది. కానీ భారీ వర్షాలు నేపథ్యంలో భారీ బహిరంగ బహిరంగ సభ నిర్వహించే ప్రాంతం అనుకూలంగా లేకపోవడంతో పర్యటన రద్దయింది. అయితే ఇదే పర్యటన ఈ నెల 19న జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదే వేదిక పైనుండి జగనన్న విద్యా దీవెన నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువత నాయకులు గ్రంధి రవితేజ తో పాటు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బెతేస్తా స్వస్థత ప్రార్ధన మందిరంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడ ుకలను అట్టాసముగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొండాడ వెంకన్న బాబు యెహోవా తండ్రి ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, డీజే,చుట్టుపక్కల గ్రామాల్లో పాస్టర్ల హాజరై యువనాయకులు వెంకన్నబాబుకి ప్రత్యేక ఆశీర్వాదములు ఇచ్చారు. బెతేస్తా స్వస్థత ప్రార్ధన మందిరం పాస్టర్ జి.పిలోమోను దృశ్యాలువాతో సత్కరించారు. మండలంలో చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలను అక్కడకి వచ్చినభక్తులకు తెలియపరిచి వారిని పాస్టర్లందరి సమక్షంలో అభినందించారు. అనంతరం కేక్‌కట్ చేసి సంఘస్తులతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని అనంతరం విందులో పాల్గొన్నారు.

## మానవహారం నిర్వహించిన న్యాయవాదులు




**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** బార్ అసోసియేషన్లు, అసెంబ్లీలో చర్చించకుండా 2023 భూ హక్కు చట్టాన్ని తీసుకురావటం అన్యాయమని పలువురు న్యాయవాదులు అన్నారు. మంగళవారం ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ విధులను బహిష్కరించి స్థానిక అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికివినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూప్రజల ఆస్తులకు నష్టం కలిగించే ఇటువంటి చట్టాన్ని తీసుకురావటం అన్యాయమని అన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు న్యాయపోరాటం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ సోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, పూరెల్ల శ్రీనివాస్, ఆర్కే బాబ్జి, శ్రీనివాస్ పోలిశెట్టి రఘురామారావు, ఇంజే టి జాన్ కెనడి, గో డి సత్యనారాయణ, పోలిశెట్టి సూరిబాబు నక్క ఆనంద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గొరగన మూడిలో జాతీయ రహదారిపై మట్టి గుట్ట వేయడంతో 3 గంటల పాటు ట్రాఫిక్ అంతరాయం





**పాలకోడెరు, మేజర్ న్యూస్:** బీమవరం పాలకొల్లు జాతీయ రహదారిపైమంగళవారం.నాడు ఉదయం 7గంటల ప్రాంతంలోఒక ఇంటి యజమాని లారితో మట్టిని.

జాతీయ రహదారిపై వేయడంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది దింతో ఉదయం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఉద్యోగులు స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఆటోల్లో ప్రయాణికులకు వాహనదారులకు అంతరాయం ఎర్పడి నానా ఇబ్బందులు పడ్డారు సంఘటన స్థలానికి పాలకోడెరు పోలీసులు బీమవరం పోలీసులు రావడంతో రోడ్డుపై ఉన్న మట్టిని తొలగించి ట్రాఫిక్ని క్లియర్ చేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు